




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్ధిపేట

సోమవారం 30 జూన్ 2025

# అభివృద్ధి బాటలో మెదక్ జిల్లా..!






- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- క్షేత్రస్థాయి పర్యటనలో అరుదైన ఘనత సాధించిన కలెక్టర్

- వివిధ రంగాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్న కలెక్టర్
- 01 జులై -2024 నుండి ఈరోజు 29-6-2025వరకు 255 రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసిన కలెక్టర్
- మెదక్ జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక కథనం

మిగతా 4లో

## కార్ బైక్ ఢీ



కొల్చారం మేజర్ న్యూస్............. మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలోని ఎన్ హెచ్ 765 డి పై వరిగుంతం గ్రామానికి చెందిన ముత్యం గారి అర్జీ రఘుపతి మెదక్ నుండి తన స్వగ్రామైన వరిగుంతం వెళ్తున్న సమయంలో నర్సాపూర్ నుండి మెదక్ వెళుతున్న కార్ షిఫ్ట్ డిజైర్ %ూ 15 ఖ% 9082 గల వాహనం ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనం %ూ 29 ూ% 9665 ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ముఖ్యంగారి అర్జీ కి గాయాలు కావడంతో 108 వాహనంలో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఆవాస ప్రాంతాలలో డ్రైనేజీ సిసి రోడ్ల సౌకర్యాలు కల్పించాలి

- మెదక్ సిటిజన్ ఫోరం సభ్యులు



మిగతా 5లో

## హెచ్ పి పెట్రోల్ పంపును ప్రారంభించిన, మంత్రి దామోదర రాజనర్సింహ



మిగతా 8లో

## కొండాపూర్ మండలంలో అక్రమ వెంచర్లు

### నిబంధనలకు వ్యతిరేకంగా అభివృద్ధి పనులు



మిగతా 5లో

# చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని జాలపల్లి గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ మాట్లాడుతూ బహుజన వీరుడు హైందవ ధర్మ పరిరక్షణ కంకణ భక్తుడైన చత్రపతి శివరాజ్ మహారాజ్ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. త్వరలో విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్ సర్పంచ్ లు మహదేవభట్ల రాంప్రసాద్ శర్మ, గిరి కరుణ తిరుపతి యాదవ్, బూర గంగాధర్, ఉపాధ్యాయులు నాగులపల్లి రాములు, విశ్వహిందూ పరిషత్ నాయకులు తుపాకుల శేఖర్ ముదిరాజ్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందచేసిన బిజెపి నాయకులు రఘువీర రెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం లో ఆదివారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎల్లాపురం నర్సింలు మరణించడం జరిగింది, అంత్యక్రియలకు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరా రెడ్డి సహకారంతో పోతంశెట్టిపల్లి గ్రామ బిజెపి నాయకులు ఐదువేల రూపాయల ఆర్థిక సహకారం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బిజెపి మాజీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, పోతంశెట్టిపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు సాయిని రాజు, పాతూరి రామకృష్ణ గౌడ్, గ్రామస్తులు నంగునూరి సిద్ధిరాములు, గడ్డమీద ఐలేష్, సదాల శ్రవణ్, సదాల ఏలం,తదితరులు పాల్గొన్నారు.

# బెక్కల్ గ్రామాన్ని సందర్శించిన ఎస్సై షేక్ మహబూబ్



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని బెక్కలి గ్రామాన్ని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ ఆదివారం సందర్శించారు. సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ కోసం సీసీ కెమెరాలు చాలా ముఖ్యమన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. గ్రామంలో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గంజాయి టాక్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అంకితమైన కమిటీ హాల్ ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : పటేల్ గూడా మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ను ఆదివారం పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెట్రో ఎంక్లేవ్ కాలనీ ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చిన కాంగ్రెస్ పార్టీ తరపున మీకు అన్ని సౌకర్యాలు- సమకూరుస్తానని, ఆయన అన్నారు.





కమ్యూనిటీ అభివృద్ధికి వసతులు ఎంతో అవసరం, కాబట్టి కాలనీ ప్రజలు కలిసిమెలిసి ఉండి, సౌకర్యాలను సద్వినియోగం, చేసుకోవాలని ఆయన అన్నారు. కాలనీకి కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుంది, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం

## : మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వం అని వట్టిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సమయానికి ఎరువులు అందుబాటులో ఉండడం పంటలు వేసే సమయంలో రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయడం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడం అనేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో 18 నెలలు రైతులకు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని తెలిపారు రైతు రుణమాఫీ ఉచిత విద్యుత్ 200 యూనిట్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గ్యాస్ సబ్సిడీ రైతు భరోసా బీసీ కమిషనర్ ఏర్పాటు కులగణన రైతు కమీషన్ ఏర్పాటు విద్య కమీషన్ ఏర్పాటు విద్యా కమిషన్ ఏర్పాటు వైశ్య కార్పొరేషన్ రైతు కూలీలకు రైతు భరోసా సన్న వడ్లకు 500 బోనస్ ఇలాంటి అనేక పథకాలు చేపట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని తెలిపారు.

# ఘనంగా బురుజు మైసమ్మ బోనాలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక బురుజులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ బురుజు మైసమ్మ తల్లి ఆషాడ మాస బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు బురుజు మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా స్థానిక కాలనీ ప్రజలు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు,చిన్నారులు బోనమెత్తి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.పోత రాజుల,డప్పు చప్పుల్లతో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు.స్థానిక కౌన్సిలర్ దీప్తి నాగరాజుతో పాటు పలువురు కౌన్సిలర్లు అమ్మవారిని దర్శించుకున్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు,కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వంశీధర్ రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భాగంగా తనవంతు సహాయ సహకారాన్ని అందిస్తానన్నారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు.

# పాండురంగాశ్రమం వేదికగా ఆషాఢి ఉత్సవాల

## - జూలై 1 నుంచి 7 వరకు ఘనంగా



మర్కు క్ మేజర్ న్యూస్: మర్కూక్ మండలంలోని అపర పండరీపురం పాండురంగాశ్రమం ఈ సంవత్సరం 94వ ఆషాఢి భక్తోత్సవాలకై అంగరంగ వైభవంగా సిద్ధమైంది. భగవన్నామ స్మరణతో కూడిన వీధి శోభాయాత్రలతో, సామూహిక భజనలు, సహపంక్తి భోజనాలతో ఆధ్యాత్మిక శోభ ఏర్పడనుంది. జూలై 1వ తేదీ మంగళవారం యాదాద్రి జిల్లా చల్లూరు నుంచి జగదేవ్‌పూర్ మీదుగా భగవన్నామ శోభాయాత్రతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. జూలై 2న గురుపూజలతో పర్వదిన వేడుకలు ప్రారంభమవుతాయి. 3వ తేదీ శ్రీసీతారామచంద్రుల వారికి క్షీరాభిషేకం, పుష్పార్చనలు జరగనున్నాయి. 4వ తేదీన భవానీ శంకరాల ఆలయంలో శతరుద్రాభిషేకం, పుష్పార్చనలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించనున్నారు.

**త్రిరాత్రోత్సవాల ప్రత్యేక ఆకర్షణలు:** జూలై 5వ తేదీ శనివారం నుండి త్రిరాత్రోత్సవాలు మొదలవుతాయి. ఈ సందర్భంగా అఖండ భగవన్నామ సంకీర్తనం, స్వామివారికి విశేష పూజలు, ప్రసాద వితరణ నిర్వహిస్తారు. పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకరభారతీ స్వామి, మాధవానంద సరస్వతీ స్వాములు విచ్చేసి భక్తులను అనుగ్రహిస్తారు. సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించనున్నారు.

**ఏకాదశి నాడు హరికథా కార్యక్రమం:**

జూలై 6వ తేదీ ఆదివారం, తొలి ఏకాదశి సందర్భంగా విశేష పూజలు, మహాహారతులు, హరికథా కాలక్షేపం వంటి కార్యక్రమాలు ఉంటాయి. ఉపహారం, తేనీరు నిరంతరం భక్తులకు అందుబాటులో ఉంటాయి. అన్నప్రసాదం అన్ని రోజుల్లోనూ అందించనున్నారు.

**ద్వాదశి అన్నదానానికి భక్తుల సందడి:**

ఉత్సవాల చివరి రోజు, జూలై 7వ తేదీ సోమవారం, ద్వాదశి మహా అన్నదానం వైభవంగా జరుగుతుంది. కొత్తగా ఏర్పాటు చేసిన భోజన మండపంలో సహపంక్తి భోజనాలు నిర్వహిస్తారు. భక్తులకు వడ్డింపు ప్రత్యేకంగా చాటలతో చేయడం విశేషం. వండాల్సిన అన్నం పరిమాణం పై భగవత్ సంకేతానుసారంగా 'చీటీల విధానం'ను పాటిస్తారు. అది నాటి సంప్రదాయం. వండిన అన్నం భక్తులకు సరిపోతుందనేది ప్రతి సంవత్సరం చాటిచెప్పిన విశ్వాసం. ఈ భక్తిమయమైన మహోత్సవంలో భాగస్వామ్యం కావాలని, స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని నిర్వాహకులు భక్తులకు ఆహ్వానం అందిస్తున్నారు.

# కొండాపూర్ మండలంలో మట్టి మాఫియా రాజ్యం

## - ప్రభుత్వ అస్సైన్మెంటు గుట్టలూ లక్ష్యంగా! - అర్ధరాత్రి మిషన్లు - అధికారులపై దాడుల, బెదిరింపులు

కొండాపూర్, మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలో మట్టి మాఫియా సైరన్ మోగిస్తోంది. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ అసైన్మెంటు భూములు, గుట్టలు, కుంటలు, చెరువుల నుంచి మట్టిని అక్రమంగా తవ్వి అర్ధరాత్రుల్లో తరలింపు జోరుగా సాగుతోంది.

**ఇటాచీలు, జేసిబీలు తో విచ్చలవిడిగా తవ్వకాలు**



ఊరి నిద్రను దోచుకుంటూ రాత్రివేళల్లో భారీ ఇటాచీలు, జెసిబీలతో మట్టి తవ్వకాలు నిరాఘాటంగా సాగుతున్నాయి. తవ్విన మట్టిని ట్రాక్టర్లు, లారీల్లో ఇతర మండలాలకు తరలిస్తున్నారు. ఈ మట్టి, మార్కెట్‌లో ఒక్క టిప్పర్‌కు రూ. 7వేలు నుంచి రూ. 10వేల వరకూ వెళ్తోంది. కమర్షియల్ ప్రాజెక్టులు, ఇటుక బట్టీలు, ప్రైవేట్ ఫ్యాక్టరీలు, వెంచర్ల కోసం మట్టి తవ్వకాలు వాణిజ్య వ్యాపారంగా మారాయి.

**ప్రభుత్వ భూములు టార్గెట్ – నిబంధనల ఖాతరు లేదు**

మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాల్లో చాలా వరకు ప్రభుత్వ అసైన్మెంటు భూములు, చెరువుల మట్టిని లక్ష్యంగా చేసుకుంటున్నారు. వనరుల గర్భాన్ని గూటిగా మార్చే ఈ చర్యలు పర్యావరణాన్ని హానిచేస్తున్నా, స్థానిక అధికార యంత్రాంగం చేతులెత్తేస్తోంది.

**సొకాల్డ్ నాయకుల బెదిరింపులు – అధికారులపై ఒత్తిడులు**

ఈ మట్టి మాఫియా వెనుక అధికార పార్టీ, ప్రతిపక్షం అనే తేడా లేకుండా సొకాల్డ్ నాయకులే ఉండడం గమనార్హం. అధికారులపై తీవ్రంగా ఒత్తిడులు తెస్తున్నారు. "బండ్లు సీజ్ చేస్తే, బదిలీ చేస్తాం" "కేసులు పెడితే, నువ్వే వేటు అవుతావు" "మా మాట వినకపోతే చూస్తావు" అనే స్థాయిలో దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు దిగుతున్నారు. అసలు నిబంధనల ప్రకారం మట్టిని తరలిస్తే ప్రభుత్వ వెనుకేసి అధికారులే ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది.

**వ్యతిరేకించిన అధికారులపై దౌర్జన్యం – బదిలీలు సాధారణం**

ఇటీవలి కాలంలో కొందరు రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులు ఈ అక్రమ



కార్యకలాపాలను అడ్డుకుంటే వారిపై దౌర్జన్యం జరిగింది. వాహనాలను సీజ్ చేయడం, కేసులు పెట్టడం వంటి చర్యలు తీసుకోగానే మాఫియా నాయకులు రాజకీయ బలంతో అధికారుల బదిలీలను సునాయాసంగా సాధించారు.

**ప్రజల నిరాశ – వ్యవస్థపై నమ్మకం కోల్పోతున్నారు**

ప్రభుత్వ భూములు, నీటి వనరులు మాఫియా చేతుల్లో పడుతుంటే గ్రామస్థుల మనసులో వేదన పెరుగుతోంది. చెరువులు బొబ్బలై, పుట్టలు పల్లలై మారుతున్నా స్పందించే నైతిక బాధ్యత పాలకులకేమీ లేనట్లే కనిపిస్తోంది.

: మట్టిలో దాగిన లక్షల రూపాయల వ్యాపారం

1 టిప్పర్ మట్టి = ₹10,000 వరకు ఆదాయం

రోజుకి కనీసం 30%–%50 టిప్పర్లు

మాఫియా గూటికి రాజకీయ నెట్‌వర్క్ బలహీనతలు ఆయుధం

**ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది!**

ఇంకెన్ని గుట్టలు ఖాళీ చేయిస్తారు? ఇంకెన్ని చెరువుల మట్టిని చోరిలా ఎత్తుకెళ్తారు? ప్రజాస్వామ్యంలో ప్రజల ఆస్తిని కాపాడాల్సిన ప్రభుత్వం

**మాఫియా నాయకులకు బానిసలా మారిపోతుందా?**

ఇది ప్రశ్నించాల్సిన సమయం. చట్టాన్ని పాటించిన అధికారులను తక్షణమే రక్షించాలి. అక్రమ మట్టి మాఫియాను పట్టిఇప్పుడే చెక్కుచెదరనివిధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. తాసిల్దార్ పై ప్రజల్లో విశ్వాసం కలుగుతుంది

ఎక్కడ అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఎక్కడ అక్రమాలు జరిగిన అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకొని లారీలను సీ చేసి అక్రమాలను అదుపు చేస్తున్నారు తాసిల్దార్ పై ప్రజల్లో మంచి విశ్వాసం కలుగుతుంది.

## ఘనంగా బాట పోచమ్మ తల్లికి బోనాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు పటేల్ బాజా,బుచ్చ వారి అధ్యర్యంలో బైండ్ల రాజుల నృత్య ప్రదర్శనల మధ్య బాట పోచమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసం సందర్భంగా బాట పోచమ్మ తల్లికి మున్నూరు కాపు పటేల్ ఆధ్వర్యంలో అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో బోనాలను సమర్పించడం జరిగిందన్నారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కు పంపిణి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కు ను ఆదివారం వడ్ల లక్ష్మీ నరసవ్వ,కు 44వేల రూపాయలు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కల్వకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగ రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జ భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసూద్ అలీ, మోహన్ రెడ్డి, అంబేద్కర్ సంఘము అధ్యక్షులు కుంచన రాజు, వడ్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కౌడిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ర్యాలీ

**– మండలంలో లోపించిన పారిశుధ్య పనులపై స్థానిక**

**- ఎంపిడిఓ కు మెమొరాండం సమర్పిస్తాం**

**- మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్**



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలంలో పారిశుద్ధ్యం పనులు లోపించడం మరియు చెత్త ట్రాక్టర్ నడిపించకపోవడంతో మండలంలోని పలు గ్రామాలలో మురికి కాలువలు తీయకపోవడం విధి లైట్లు పెట్టకపోవడం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు అని చెప్పి గ్రామాలని విస్మరించడానికి నిరసనగా నేడు సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆదవర్యంలో మండల కేంద్రము లో గల గవర్నమెంట్ హాస్పిటల్ నుండి ఎంపీడీవో కార్యాలయంలో వరకు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో కి మెమోరాండం ఇవ్వనున్నట్లు మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి విచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలోని ఎంపీపీ జడ్పిటిసి మాజీ వైస్ ఎంపీపీ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం సభ్యులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ప్రేమను పంచగలిగే కవి యరకల యాదయ్య స్వచ్ఛమైన కవి, ప్రముఖ కవి నందిని సిధారెడ్డి



రామ చంద్రాపురం మేజర్ న్యూస్ : ఏ వ్యక్తినైనా అమితమైన ప్రేమను పంచగలిగే గొప్ప కవి యరుకల యాదయ్య అని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి తెలిపారు. ఆదివారం రామచంద్రాపురం పరిధిలోని మల్లికార్జుననగర్ సంక్షేమ భవనంలో యరకల యాదయ్య రచించిన నాలుగో కవితా సంపుటి 'నీటి అద్దం' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కవులందరినీ ఒకే స్థాయిలో గౌరవించే వ్యక్తి యాదయ్య అని కొనియాడారు. కవి అంటే కవిత్వం ద్వారా లోకానికి ప్రేమను అందించాలని, ఆ పని చేయడంలో యాదయ్య ముందుంటాడని తెలిపారు. యాదయ్య నిజాయతీగా ఉంటాడు.. ఆయనో స్వచ్ఛమైన కవి అని సిధారెడ్డి ప్రకటించారు. మనిషి మొదట ప్రేమను, మంచి హృదయాన్ని కలిగి ఉండాలని చెప్పారు. కండ్లు ఉండాల్సిన చోట ఉంటేనే చూడాల్సినవి చూస్తాయని, అప్పుడు మంచి కవిత్వం వస్తుందని పేర్కొన్నారు. మనిషిని చూడని కండ్లతో మాకేం పని అంటూ సిధారెడ్డి చమత్కరించారు. యాదయ్య నిరాడంబరంగా, నిక్కచ్చిగా ఉంటారన్నారు. ఒకరి నుంచి ప్రయోజనం పొందడం కోసమో, ఒకరి నుంచి మెప్పు పొందడం కోసమో చాలామంది తమ అభిప్రాయాలను ఈజీగా మార్చుకుంటారని, కానీ.. యాదయ్య మాత్రం నమ్మిన విలువలకు కట్టుబడి నిజాయితీగా, నిబద్ధతతో ఉంటూ దేనికోసం రాజీపడబోరని పేర్కొన్నారు.పుస్తకావిష్కరణ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, జంట నగరాల అధ్యక్షులు కందుకూరి శ్రీరాములు, తెరసం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం, బెల్లంకొండ సంపత్ కుమార్, పొట్టబత్తుల యాదగిరి, పాలకుర్ల లింగస్వామి, వంగరి సతీష్ కుమార్, పాలపాటి రఘురామిరెడ్డి, మన్నె విఠల్, ఉషారాణి, కందాళై రాఘవాచార్య, పలువురు కవులు, కార్మికులు, కాలనీ వాసులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్ల తొలిభోనాల జాతర మహొూత్సవంలో పాల్గొన్న చింత సాయినాథ్



సంగారెడ్డి టౌన్ మేజర్ న్యూస్: సంగారెడ్డి పట్టణంలో కుమ్మర్ల తొలిభోనాల జాతర మహొూత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుమారుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు. ఊరేగింపులో భాగంగా ఐబీ నుంచి ప్రారంభమైన బోనాల ర్యాలీ అస్తబల్ వద్ద ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పిస్తూ ముగిసింది. జాతర సందర్భంగా చింత సాయినాథ్ ప్రత్యేకంగా ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని కుమ్మర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ సమన్వయంతో నిర్వహించారు. ఊరేగింపులో పలువురు కుమ్మర్ల యువత, మహిళలు, పెద్దలు సంప్రదాయ వేషభూషల్లో పాల్గొన్నారు. బోనాల సందడితో పాటుగా డప్పులు, తెలంగాణ జానపద కళలతో ఊరేగింపు మరింత హర్షాతిరేకంగా మారింది. ఈ బోనాల కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ నల్ల పోచమ్మ తల్లి.. మా కోరికలు నెరవేర్చు తల్లి..

**– అమ్మవారి దర్శనార్థం భారీగా తరలివచ్చిన భక్తులు**





కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మ నల్ల పోచమ్మ తల్లి మా కోరికలు నెరవేర్చు తల్లి అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో మెదక్ జిల్లా..!

- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- క్షేత్రస్థాయి పర్యటనలో అరుదైన ఘనత సాధించిన కలెక్టర్
- వివిధ రంగాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్న కలెక్టర్
- 01 జులై -2024 నుండి ఈరోజు 29-6-2025వరకు 255 రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసిన కలెక్టర్
- మెదక్ జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక కథనం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం గడిచిన ఏడాది కాలంలోగత పార్లమెంట్ ఎలక్షన్స్ మోడల్ కోడ్ ముగిసిన అనంతరం 01 జూలై 2024 నుండి 29-06-2025 వరకు ఒక సంవత్సరకాలం సుమారుగా 255 రోజులపాటు క్షేత్రస్థాయి పర్యటనలలో నిమగ్నమై ఉన్నారు. ఈ సంవత్సరకాలం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో 280 రోజులు ఉంటే సుమారుగా 90% రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి విప్లవాత్మ కమైన మార్పులు శ్రీకారం చుట్టడం విశేషం. పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే.. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా. పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను మెదక్ జిల్లా ప్రజలకు అందిస్తున్నారు.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే , విద్యా ,వైద్యం,వ్యవసాయం, విద్యుత్, మహిళా సాధికారత తదితర రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేశారు.







## వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర ప్రభుత్వ సూచనలు సలహాలు పాటిస్తూ వ్యవసాయరంగం పై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో పంట పొలాలలో రైతులను నేరుగా కలిసి వ్యవసాయ స్థితిగతులను తెలుసుకొని రైతులు ఒకే పంటపై ఆధారపడకూడదని అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ .రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషించి తద్వారా చర్యలు తీసుకుంటున్నారు ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా ప్లాన్ చేసి అమలు చేయడానికి రైతులతో సంభాషించడం మరియు వారి నుండి ప్రత్యక్ష అభిప్రాయాన్ని తీసుకోవడం మరియు మంచి నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులను నిర్ధారించడం, 2024-25 రబీలో రికార్డు స్థాయిలో 3.2 మెట్రిక్ టన్నుల వరి సేకరణ, గత 4 సంవత్సరాలలో ఇదే అత్యధికంగా ఉన్నాయి.

## ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా రాత్రి బస మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తానే స్వయంగా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశపెట్టి విద్యా నైపుణ్యాలు పెంచే దిశగా కృషి చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో 562 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడానికి గణితం, విజ్ఞాన శాస్త్రంలో సాధించడంలో భాగంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని జిల్లాలో అమలు చేయడం జరిగింది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఫలితంగా పదవ తరగతిలో 97 %ఉత్తమ ఫలితాలు సాధ్యపడ్డాయి.

## జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత మెరుగుపరిచే దిశగా అడుగులు

ప్రభుత్వ సలహాలు సూచనలు పాటిస్తూ వైద్య ఆరోగ్య శాఖను మరింత పట్టిష్టం చేస్తూ ప్రజలకు సమగ్ర వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, సీసీటీవీ కెమెరాలు ద్వారా ఆసుపత్రి సిబ్బంది సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల వైద్య సిబ్బంది తమ విధులను క్రమశిక్షణగా నిర్వహిస్తూ సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటున్నారు అందుబాటులో ఉన్న వసతులపై సమీక్షలు చేపడుతున్నారు. వైద్య సేవల నాణ్యత మెరుగుపరచే దిశగా అవసరమైన ఆధునిక వైద్య పరికరాల సమకూర్పుపై దృష్టి సారించారు.

ప్రతి ఒక్క రోగికి సరైన సేవలు అందేలా వైద్య సిబ్బందికి మార్గనిర్దేశం చేసి, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు. అన్ని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో సిసిటివిలను ఏర్పాటు చేయడం మరియు కలెక్టర్ ఛాంబర్ మరియు డిఎంహెచ్ఓ ఛాంబర్ నుండి వైద్యులు మరియు పారా మెడికల్ సిబ్బంది హాజరు మరియు సమయాలను పర్యవేక్షించడం మరియు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో హాజరు, వైద్యుల సమయాలు మరియు ఆరోగ్య సేవలను మెరుగుపరచడం. పటిష్ట చర్యలు తీసుకున్నారు.

జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కలెక్టర్ చూపుతున్న చొరవ మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందించేందుకు



దోహదపడుతోంది. మహాలక్ష్మి పథకం అమలు తీరును స్వయంగా కలెక్టర్ దంపతులు టికెట్ కొనుగోలు చేసి బస్సులో సాధారణ ప్రయాణికుల్లాగా ప్రయాణం చేయడం విశేషం.

## లెస్ పేపర్ – లెస్ ప్లాస్టిక్

పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలనే దృఢ నిశ్చయంతో అధికారులకు, సిబ్బందికి సూచనలు సలహాలు ఇస్తూ కలెక్టరేట్ కార్యాలయం తో పాటు, ఇతర శాఖలలో కూడా ప్లాస్టిక్ నిర్మూలించి స్టీల్ బాటిల్స్, పేపర్ గ్లాసులు ద్వారా సమావేశాలలో త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ ఆఫీస్ విధానాన్ని అమలు చేసి ప్రతి ఫైలు ఈ ఆఫీసులో రావాలి యాన్యువల్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఆ దిశగా ప్రతి శాఖ ఫైల్స్ ఆన్లైన్ ద్వారా పరిష్కరిస్తూ చర్యలు తీసుకున్నారు.తద్వారా ఇప్పటివరకు 1700 ఫైల్స్ ఆన్లైన్ ద్వారా పరిష్కరించడం జరిగింది.

ఆదివారాలు,సెలవు రోజుల్లో కూడా క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ సహజంగా ఆదివారాల్లో కలెక్టర్ గాని ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా సమయాన్ని కుటుంబ సభ్యులకు కేటాయిస్తారు, దీనికి భిన్నంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారాల్లో కూడా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అత్యంత చేరువు చేయాలనే ఉద్దేశంతో. విస్తృత పర్యటన నిర్వహించి , ప్రజల్లో మమేకమై జిల్లా ప్రగతి,



అభివృద్ధి సంక్షేమంపై నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ప్రజలలో మమేకమవడం వల్ల పథకాలు అమలు చేయడం వాటి ఫలితాలు ప్రజలకుఅందించడంలో జిల్లా యంత్రాంగానికి ప్రత్యక్ష అభిప్రాయం లభించడం జరిగింది తద్వారాఆ పథకాలు నన్ని అర్హులైన లబ్ధిదారులకు నిష్పక్షపాతంగా అందించడానికి ఉపయోగపడ్డాయి అదేవిధంగా జిల్లా అధికారులు అందరూ కూడా సాధ్యమైనంత ఎక్కువ సమయం క్షేత్రస్థాయిలో పర్యటించినట్లయితే ఆయా శాఖల మరియు సిబ్బంది పనితీరు మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా అందరు కృషి చేయాలని ఆదేశించారు. కేవలం ఆదేశాలిచ్చే స్థాయిలో పరిమితం కాకుండా జిల్లా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో ప్రజల్లో మమేకమై ఇటు ప్రజల మధ్య పనిచేయడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచారు. జిల్లా అభివృద్ధే లక్ష్యంగా నిరంతరంగా పని చేస్తూ, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి తక్షణమే పరిష్కారం చూపే విధంగా కలెక్టర్ విశేషంగా కృషి చేస్తున్నారు. అత్యవసరాలపై తక్షణ స్పందన, అధికార యంత్రాంగం పట్ల సమన్వయం, ప్రజల బాగుపై ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీ పర్యవేక్షణతో పాటు, ప్రతి శాఖ పనితీరును నిరంతరం సమీక్షిస్తూ జిల్లా అభివృద్ధిని నడిపిస్తున్నారు. గ్రామీణ



ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల అభ్యర్థనలపై స్పందిస్తూ వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా శ్రమిస్తున్న కలెక్టర్ ప్రజల మన్ననలు పొందుతున్నారు..

# కొండాపూర్ మండలంలో అక్రమ వెంచర్లు

## నిబంధనలకు వ్యతిరేకంగా అభివృద్ధి పనులు

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వెంచర్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా నక్ష బాటలు గ్రామపంచాయతీ పరిధిలో రిజిస్ట్రేషన్ కోసం నిబంధనల ప్రకారం చేయాల్సిన 10 శాతం స్థలం రహదారులు, పార్కులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం కేటాయించకుండానే భూసమీకరణలు జరుగుతున్నట్లు సమాచారం.







**నిబంధనలు ఏమైపోయాయి?**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడచిన సంవత్సరాలో చేసిన లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించి నియమావళి ప్రకారం, ఎలాంటి వెంచర్ అయినా గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ అధికారులు ఆమోదించిన లేఅవుట్ పథకం ప్రకారం అభివృద్ధి చేయాలి. ఈ లేఅవుట్‌లో కనీసం 10% స్థలాన్ని పార్కులు, రహదారులు, సామూహిక ఉపయోగాల కోసం కేటాయించాలి. కానీ కొండాపూర్ మండలంలోని కొన్ని రియల్టర్లు ఈ నిబంధనలను పక్కనపెట్టి తమ స్వలాభం కోసమే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.



**గ్రామస్థుల ఆందోళన**

నివాసితులు చెబుతున్నట్లు, “వెంచర్లలో ఎటువంటి రోడ్డు ప్రణాళిక లేదు. ప్రణాళికలేమి వల్ల రాబోయే రోజుల్లో నీటి మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థలు ఉండకపోవచ్చు. బదులు, పార్కులు లేవు. పిల్లల కోసం ఆడుకునే ప్రదేశాలు కూడా ఇవ్వడం లేదు.”

**అధికారుల నిర్లక్ష్యం?**

అధికారుల మీద స్థానికుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. “పంచాయతీ అనుమతి లేకుండానే నిర్మాణాలు సాగుతున్నాయి. ఎవరు ఆపటం లేదు. కొంతమంది అధికారులు కళ్ళుగప్పుకుంటున్నారు. ఇది గ్రామాభివృద్ధికి పెనుముప్పు,” అని గ్రామస్తులు వాపోతున్నారు.

**స్పందించిన గ్రామపంచాయతీ సభ్యులు**

నక్ష బాటల గ్రామపంచాయతీ సభ్యుడు ఒకరు మాట్లాడుతూ, “మా దగ్గర కొన్ని అభ్యర్థనలు వచ్చాయి. వాటిపై పరిశీలన జరుగుతోంది. నిబంధనల విరుద్ధంగా ఏమైనా జరిగితే చర్యలు తప్పవు,” అని అన్నారు.

**అధికారులకి విజ్ఞప్తి**

ప్రజలు, సామాజిక కార్యకర్తలు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, పట్టణ ప్రణాళిక శాఖను ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమంగా అభివృద్ధి చేయబడిన వెంచర్లను గుర్తించి, సంబంధిత రియల్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు

# ఆవాస ప్రాంతాలలో డ్రైనేజ సిసి రోడ్ల సౌకర్యాలు కల్పించాలి

## ✦ మెదక్ సిటిజన్ ఫోరం సభ్యులు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మెదక్ మున్సిపల్ పరిధిలోని అన్ని ఆవాస ప్రాంతాలలో డ్రైనేజీ మరియు సిసి రోడ్లు సౌకర్యాలు కల్పించాలి.... మెదక్ సిటిజన్స్ ఫోరం . సభ్యులు పట్టణంలోని వివిధ వార్డులను సందర్శించిన సందర్భంగా ఈశ్వర్ నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన ఇంటిముందటనే గుంతలు తీసుకుని మురుగు నీటిని నిలువ చేసుకోవడం వల్ల ఈ వర్షాకాలంలో వర్షం యొక్క నీటి మూలంగా మురుగు నీరు అంతా రోడ్లపై ప్రవహించడం వల్ల అక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక వర్షం వల్ల గతంలో కొన్ని కాలనీలు అనేటప్పుడు మీద దృష్ట్యా డ్రైనేజీలన్నింటిని శుభ్రం చేస్తూ మరొకసారి వరదకు గురికాకుండా చూడాలని కోరారు.కొత్తగా వెలిసిన కాలనీలలో సిసి రోడ్ల ను వేయాలని, పార్కులన్నింటినీ పిల్లలు ఆడుకోవడానికి కావలసిన పరికరాలు ఏర్పాటు చేయాలని, పందుల సంచారం వల్ల అపరిశుభ్రంగా వీధులు పారాయని, పిల్లి కొట్టాల ప్రాంతంలో గల డబుల్ బెడ్ రూమ్ ఆవాసములో సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని, అన్ని ఇండ్లకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని, విద్యుత్ ఆన్లైన్ ఏర్పాటు చేయాలని మరియు బస్తి దవాఖన కు మంచినీటి సరఫరా లేకపోవడం వలన డాక్టరు మరియుసిబ్బంది కనీస అవసరాలను తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. వెంటనే బస్తీ దవాఖనకు నీటి సరఫరాను డ్రైనేజ్ సౌకర్యాలు కల్పించాలి. మెదక్లో విపరీతమైన కోతుల బెడద మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు .ప్రజలను కోతుల నుండి రక్షించాలని మెదక్ సిటిజన్స్ ఫోరం సభ్యులు కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి ,ఆనందం, నరసింహులు గౌడ్ ,దశరథం, బాలేష్ గౌడ్, సామ్యూల్, దయాసాగర్ ,బొందుగుల నాగరాజు కోరారు.



# మెదక్ ఎంపీ ని పరామర్శించిన...

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...

## పటాన్ చేరు మేజర్ న్యూస్



మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ను పరామర్శించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆదివారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో కాలికి శాస్త్ర చికిత్స చేయించుకున్న ఎంపీ రఘునందన్ రావు ఆయన ఆరోగ్య పరిస్థితి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భగవంతుడి ఆశీస్సులతో మెదక్ ఎంపీ రఘునందన్ రావు త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో

### మాజీ యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ ఘనంగా జన్మదిన వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామ రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ యుత్ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ గారి జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది శాలువాతో సన్మానించి కేక్ కట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మరియు నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని వారు దీవించారు.

# చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని కలిసిన ఆలయ కమిటీ సభ్యులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి సహకరించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని గ్రామస్తులు ఆదివారం కలిసి కోరారు.ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఆలయ కమిటీ సభ్యులకు గోవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ఆయనను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీనివాస్ రెడ్డి, భోజిరెడ్డి, రమేష్, రాఘవేందర్ రెడ్డి, అంజిరెడ్డి, లింగం, శ్రీధర్ గౌడ్, దినేష్, శ్రీనివాస్, నిఖిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరి రూపంలో దర్శనమిచ్చిన వన దుర్గ మాత....

## – ఆషాడ మాసం మొదటి ఆదివారం కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు

పాపన్నపేట, మేజర్ న్యూస్: ఆషాడ మాసం మొదటి ఆదివారం పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గ భవాని మాతను శాకాంబరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా రకరకాల కూరగాయలతో అమ్మవారిని శాకాంబరి మాతగా ప్రత్యేక తరహాలో చుపర్లను ఆకర్షించే విధంగా అలంకరించారు. ఆషాడ మాసం పురస్కరించుకుని ఏడుపాయల వనదుర్గ భవాని క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది . సుదూర ప్రాంతాలనుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు మంజీర నదిలోని వివిధ పాయల్లో పుణ్య స్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు , బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాం, బ్రహ్మచారి, శ్రీనివాస్ శర్మ తదితరులు ఏర్పాటు చేయగా వేదపండితులు శంకర శర్మ, పార్థివ శర్మ ,రాము , మురళి చారి నాగరాజు తదితరులు పూజలు నిర్వహించారు, ఏడుపాయలలో ఎలాంటి



సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో ప్రత్యేక బందో బస్త్ చర్యలు చేపట్టారు.



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....... కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్,రామచంద్రపురం,తిప్పారం,గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు మాజీ

## పేదింటి కల సహకారం

ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆదివారం కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు.ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు అధికారులు కొలతలు ఇచ్చారు.ఈసందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షలు లబ్దిదారుల అకౌంట్లలో జమచేస్తుందని అన్నారు.ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించాలని కోరారు. ఈకార్యక్రమంలో భూంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డమైన రవీందర్, కందూరి ఐలయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి,మాజీ ఎంపీటీసీ తూం మహేందర్,, తుం శ్రీకాంత్, సంతోష్ రెడ్డి, కొంతం కరుణాకర్,మల్లం లక్ష్మణ్ కోల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కారు బోల్తా ఒకరు మృతి...





పాపన్నపేట మేజర్ న్యూస్: కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఓ మైనర్ యువతి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు... హైద్రాబాద్ లోని బేగంపేటకు చెందిన కొత్తూరి ప్రతిమా(17) ఇంటర్ పూర్తి చేసింది.గత కొంతకాలంగా ఫతేనగర్ ప్రాంతానికి చెందిన గొల్ల చింటూ (17)అనే మైనర్ యువకుడు ప్రతిమను ప్రేమిస్తున్నానని వేధిస్తున్నాడు.ఈ విషయంలో ఇది వరకు రెండు మూడుసార్లు ప్రతిమ కుటుంబీకులు అతన్ని మందలించారు.అయినా తీరు మారలేదు.ఈ క్రమంలో శనివారం ప్రతిమ ఇంట్లో వారికి చెప్పకుండా ఇంట్లో నుండి బయటకు వెళ్లింది.చింటూతో పాటు అతని స్నేహితులు మనోహర్, శివకుమార్ లు కలిసి శనివారం రాత్రి ఏడుపాయలకు ఇన్నోవా కారులో బయలుదేరారు.చింటూ కారు నడుపుతుండగా ప్రతిమతో పాటు మిగిలిన వారు వెనక కూర్చున్నారు.రాత్రి సమయంలో ఏడుపాయలకు చేరుకున్నారు.అర్థరాత్రి 2గంటల సమయంలో ఆకలి వేస్తుందని భోజనం చేయడానికి పోతంశెట్టిపల్లి వైపు వెళ్తుండగా బస్టాండు సమీపంలోకి రాగానే కారు అతివేగంతో డివైడర్ ను ఢీ కొట్టడంతో పల్టీలు కొట్టి బోల్తా పడింది.అటుగా వెళ్లిన వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం క్షతగాత్రులను 108లో ఆస్పత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి ప్రతిమ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.చింటూ, మనోహర్, శివకుమార్ లకు స్వల్పగాయాలయ్యాయి.ఇంట్లో తెలియకుండా తన కూతురిని తీసుకువచ్చి ఆమె మృతికి కారణమైన మైనర్ గొల్ల చింటూపై చర్యలు తీసుకోవాలని ప్రతిమ తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# జాబ్ మే లకు జాబ్ మేలకు విశేష స్పందన 20 వేల

## ఉద్యోగాలు కల్పించడమే తన లక్ష్యం

## నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణమండపంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది ఈ జాబ్ మేలకు సుమారు 1200 మంది వరకు హాజరై వివిధ కపిరీలకు ఉ ద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నారు ఇందులో ఎక్కువ





శాతం మందికి ఉద్యోగాలు లభించినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల కోసం మెగా జాబ్ మేళా నిర్వహించలేదని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు రానున్న మూడున్నర సంవత్సరాల లో నర్సాపూర్ నియోజకవర్గంలోని యువతి యువకులకు 20వేల ఉద్యోగాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి నాయకులు మల్లేశం నరేందర్ రెడ్డి నవీన్ గుప్తా వెంకట్రాంరెడ్డి సురేష్ నాయక్ ఉదయ్ కుమార్ అశోక్ సురేష్ నాయక్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు హరీష్ మహేష్ రామ గౌడ్ భీమయ్య కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మెగా జాబ్ మేళలో యువతీ యువకులు
### : ఇది నిరంతర ప్రక్రియ ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ ఇన్చార్జ్




కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం ఆదివారం మొట్టమొదటిసారి గా నర్సాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ బాధలను అర్థం చేసుకొని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క మండల గ్రామ లో ఉన్న య- వకులకు నిరుద్యోగులుగా లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళు న్నానని ఆవుల రాజిరెడ్డి అన్నారు రాబోయే మూడున్నర సంవత్సరాలలో 20,000 ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు తీసుకొస్తున్న ఈ జాబ్ మేళా ను ఉపయోగించుకున్న యువతీ యువకులు నర్సాపూర్ కాంసెన్సీ మండలాల్లో 600 మందికి ఉపాధి కల్పించినట్టు తెలిపారు ఈ జాబ్ మేళా నిరంతర ప్రక్రియగా ఆవుల రాజిరెడ్డి తెలిపారు ఒక్కో మండలాల గ్రామాల్లో ఒక్కరు ఇద్దరికీ ఈ జాబ్ మేళాలో సెలక్షన్ అయినట్టు వివరించారు 400 మంది యువకులు అక్కడికక్కడే సెలక్షన్ అయినట్టు మిగతా 200 మంది యువకులకు రెండు మూడు రోజుల్లో సెలక్షన్ వివరాలు ఫోన్ ద్వారా వివరాలు తెలుపుతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువతీ యువకులు పాల్గొన్నారు.

## సమాజానికి మరో ఉపయుక్త హాల్ ఆవిష్కరణ





అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మండలం పరిధిలోని బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ఆదివారం ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పటాన్చెరు నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంగా అన్ని విధాలుగా సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. త్వరలో కాలనీలో సొంత నిధులతో గుడి మసీదు చర్చి నిర్మాణాల కొరకు నా వంతు సహకారం అందిస్తానని కాలనీ ప్రజలకు హామీ భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే, కాలనీ ప్రజలకు మిషన్ భగీరథ మంచినీరు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, బీహెచ్ఈఎల్ యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో ఇంటింటికి బిజెపి గొడుగుల పంపిణీ

గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 12వ వార్డులో బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గొడుగుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 12 వార్డులో 129 పోలింగ్ బూత్ బిజెపి అధ్యక్షుడు గడియారం రాజేశ్వర్ చారి ఆధ్వర్యంలో లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి “మన్ కీ బాత్” కార్యక్రమం వీక్షించిన అనంతరం గజ్వేల్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ గారు వర్షకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజల అవసరాల నిమిత్తం గొడుగులు ప్రత్యేకంగా తయారు



చేయించిన సందర్భంగా 12వ వార్డు ప్రజలకు ఇంటింటికి గొడుగుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ మరియు నాయిని సందీప్ గార్లు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశంలోని చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమ పథకాలు



అమలుపరుస్తూ దేశం కోసం,ధర్మం కోసం అహర్నిశలు అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారు. వికసిత భారత్ లక్ష్యంగా దూసుకుపోతూ, ఇప్పటికే అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకొని 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల దేశంగా తీర్చిదిద్దారు వారి అడుగుజాడల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వర్తింప చేయుటలో ముందుంటున్నాము, దాంట్లో భాగంగా ఈరోజు 12వ వార్డులో బిజెపి నాయకులు అందరం కలిసి వర్షాకాలానికి అవసరమైన గొడుగులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు.

ఈకార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, గజ్వేల్ బిజెపి నాయకులు పంజాల రాజు గౌడ్, గజ్వేల్ పట్టణ కోశాధికారి హరి కుమార్, బిజెపి సీనియర్ నాయకులు మంద వెంకట్, కాశమైన సందీప్, 128 పోలింగ్ బూత్ అధ్యక్షుడు భైరి రవి తదితరులు పాల్గొన్నారు..

# యాదవ సంఘం ఆధ్వర్యంలో...
# శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ
## - ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్, మేజర్ న్యూస్ : సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామం యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ ఎమ్మెల్యే, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముంపు గ్రామాల కాలనీలలో గ్రామానికి సంబంధించిన గ్రామ దేవతల, దేవుళ్ళ గుళ్ళు లేకపోవడం వల్ల ప్రజలు గుడికి వెళ్లి మొక్కుకుందామంటే గుళ్ళు లేకపోవడంతో గ్రామ దేవతల పండుగలు చేసుకోవడానికి దూరమయ్యారు. గ్రామంలో ఎలాంటి శుభకార్యాలు చేసిన పక్క గ్రామంలో ఉన్న దేవుళ్ళ గుళ్ళ దగ్గరకు వెళ్లి మొక్కులు చెల్లించుకుంటున్నారు. అన్ని కోల్పోయి వచ్చిన వారికి సరైన సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని చెప్పారు. యాదవ సంఘం పెద్దమనుషులు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో మల్లన్నసాగర్ నిర్మాణంలో పల్లెపహాడ్ గ్రామం ముంపునకు గురికావడం జరిగింది. గత ప్రభుత్వం నాయకులు గ్రామ ప్రజలకు ఈ గ్రామంలో ఉన్న బడికి బడి, గుడికి గుడి మెరుగైన సౌకర్యాలు నిర్మించి ఇస్తామని హామీ ఇవ్వడంతో ఉన్న ఊరిని విడిచి గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన కాలనీలకు రావడం జరిగింది. కాలనీలు ఏర్పాటు చేశారు కానీ గ్రామాలలో ఉండవలసిన దేవుళ్ళ గుళ్లను ఏర్పాటు చేయడం



మర్చిపోయారు. కష్టం వస్తే గుడికి వెళ్లి ముక్కుకుందామంటే గుళ్ళు లేకపోవడంతో ఎక్కడికి వెళ్లి మొక్కుకోవాలో తెలియని స్థితిలో ఉన్నామని చెప్పారు. ఈ ప్రభుత్వం అయినా మా ముంపు గ్రామాలను పట్టించుకోని ఇంకా కొన్ని రావలసిన పరిహారాలను, ప్యాకేజీలను ఇవ్వాలని శ్రీ మల్లికార్జున స్వామి దయతో గ్రామంలోని ప్రజలుకు కష్ట సుఖాలు తొలగిపోయి సుఖ సంతోషాలు, అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని ఆ మల్లికార్జున స్వామి వారిని కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ పాల్గొన్న తూంకుంట నర్సారెడ్డి

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం**

**- ఆరు నెలల్లో గృహాల నిర్మాణం పూర్తి చేయాలి : డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**

గజ్వేల్, మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు ఆదివారం సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు... గజ్వేల్ నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.



అవసరమైన పక్షంలో మరిన్ని ఇండ్లు మంజూరీకి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రజాపాలనతో ప్రభుత్వ పథకాలను పేదల చెంతకు చేర్చుతుండగా, వారిలో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. అయితే గతంలో దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యంగా సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సుఖేందర్, దానమైన మల్లేశం పంచాయతీ సెక్రెటరీ కుమార్ స్వామి, గజ్వేల్ రామచంద్రా రెడ్డి, మంద నర్సింలు, అందోల్ నరసింహులు, కొత్తపల్లి ఎల్లగౌడ్, బాలు గౌడ్, పాలా రాములు గౌడ్, బాల్ రాజు గౌడ్, అంజాగౌడ్, ప్రభాకర్, బిక్షపతి, రామచంద్రం, నరేందర్ రెడ్డి, స్వామి బొయని రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలో ఆదివారం స్థానిక పట్టణ బ్లాక్ ఆఫీస్ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు,చిన్నారులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనమెత్తి నైవేద్యం సమర్పించారు.స్థానిక కాలనీలోని మైసమ్మ తల్లిని దర్శించుకొని ఘనంగా మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బెక్కంటి సంపత్,కొలిపాక శ్రీనివాస్ లు మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో తులతూగాలని పంటలు మంచిగా పండాలని కోరుకున్నారు.ఆషాడ మాస బోనాలు తమ కుమ్మర్ల హక్కు అని చాటి చెప్పిన ఘనత కుమ్మరి కులస్తులదేనన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గోవిందారం బాలమల్లు,కోశాధికారి దరిపల్లి దుర్గయ్య,గౌరవాధ్యక్షులు గోవిందారం కనకయ్య,సభ్యులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛకు దెబ్బ... మహా న్యూస్ ఆఫీస్ పై దాడి

**- రోడ్డుమీద నిరసన గలం... రాస్తారోకో చేపట్టిన జర్నలిస్టులు**

**- పటాన్ చెరు పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు**




పటాన్ చేరు మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గంలోని జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పటాన్ చేరు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నిన్న జరిగిన మహా న్యూస్ ఆఫీస్ కార్యాలయం పై దాడిని ఖండిస్తూ జర్నలిస్టులు అంతా కలిసి పోలీస్ స్టేషన్లో సిఐ-కి వె-మోరాండం ఇచ్చిన జర్నలిస్టు సంఘాలు, ఈ సందర్భంగా జర్నలిస్టు లు మాట్లాడుతూ... పత్రిక స్వేచ్ఛకు దెబ్బతీస్తూ, దాడులు నిర్వహిస్తున్న దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని జర్నలిస్టు సంఘాలు మండిపడ్డాయి, తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి జర్నలిస్టులపై దాడులను కార్యాలయాల పై దాడులను వెంటనే అరికట్టాలని జర్నలిస్టులు సంఘాలు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చేరు నియోజకవర్గ జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో నేపాల్ మహిళా మృతి

**ఆర్థిక సహాయం చేసిన కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీలోని లక్ష్మీ నగర్ కాలనీలో జీవిస్తున్న తులసి మాయ (65) ఆదివారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. గత 30 సంవత్సరాలుగా నేపాల్ నుంచి వలస వచ్చి కాలనీలో నివసిస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కష్టాల్లో ఉన్న పేద కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన సమయం అని అన్నారు. మానవత్వాన్ని చాటిన నాయకుడిని బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పి పెట్రోల్ పంపును ప్రారంభించిన,

## మంత్రి దామోదర రాజనర్సింహ



వట్టిపల్లి,సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలం ,మేడికుంద గ్రామ శివారులో ఏర్పాటుచేసిన హెచ్ పి,పెట్రోల్ పంపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆరోగ్య శాఖ మంత్రి ,దామోదర రాజనర్సింహ, వేంచేసినారు .పూజ గావించి పెట్రోల్ పంపును ప్రారంభించినారు.. ఆ తర్వాత పద్మావతి హాస్పిటల్ వారి ఆహ్వానం మేరకు ,ధావకానను సందర్శించి .యాజమాన్యం , డాక్టర్లు ,సిబ్బంది పనితీరును మెచ్చుకున్నారు . పేషెంట్లను కంటికి కనురెప్పల చూసుకోవాలన్నారు. మేడికుంద గ్రామం లో శనివారం మరణించిన టి సురేష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ,పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పేరుతో నిధుల దుర్వినియోగం

## ◆ పంచాయతీ కార్యదర్శిపై ఆరోపణలు

కొండాపూర్ మండల పరిధిలోని ఓ గ్రామంలో పంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణలతో కలకలం రేగుతోంది. పంచాయతీ నిధులు పుష్కలంగా ఉండగానే “నిధులేమీ లేవు” అంటూ అధికారికంగా తెలియజేస్తూ, తాను సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేస్తున్నానని ప్రకటిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు.

గ్రామంలో జరిగిన కొంతమంది స్థానిక నాయకుల నివేదిక మేరకు, ఇటీవల కాలంలో జరిగిన రోడ్ మరమ్మతులు, డ్రైనేజీ నిర్మాణం, వాటర్ ట్యాంక్ రిపేర్ వంటి పలు పనులకు బిల్లులు మంజూరు అయినప్పటికీ అవి పంచాయతీ ఖాతాల్లో చూపించబడకుండా వ్యక్తిగత ఖర్చులుగా పేర్కొంటున్నారంటూ ఆరోపిస్తున్నారు.

ఈ వ్యవహారంపై స్థానిక ప్రజలు మండిపడుతూ, “ఇది పచ్చగా నిధుల పక్కదారి. ప్రభుత్వ నిధులను దారి మళ్లించి, తరువాత తానే ఖర్చు పెట్టినట్టుగా ప్రచారం చేసుకోవడం సరికాదు” అని మండిపడుతున్నారు.

పరిస్థితిని గమనించిన మండల స్థాయి అధికారులు విచారణ జరిపించి. పంచాయతీ ఆడిట్ వివరాలు పరిశీలించి, నిధుల వినియోగంపై సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బొమ్మారెడ్డి గూడెం లో మధ్యపానం నిషేధం



మేజర్ న్యూస్ పుల్కల్ : .చౌటకుర్ మండల పరిధిలోని బొమ్మ రెడ్డి గూడెంలో ఆదివారం గ్రామం లో తాండలో, ఊరిలో మద్యం షాపులు, బెల్ట్ షాప్ లు బంద్ చేయడం కొరకు గ్రామంలోని యువకులు మరియు పెద్దలు కలిసి నిర్ణయం చేయడం జరిగింది గ్రామస్తులు అందరు ఈ నిర్ణయన్నికి కట్టుబడి ఉండాలని గ్రామ పెద్దలు మరియు యువకులు అందరు కాలసి నిర్ణయం చేశారు. లేనిచో ఈ నిర్ణయాన్ని ఉల్లంగిస్తే యాభై వేల రూపాయలు(50,000/-) జరిమాన విధించడం జరుగుతుంది గ్రామ పెద్దలు మరియు యువకులు హెచ్చరించారు.

## కొండాపూర్ మండలం చర్ల గోపురారం గ్రామంలో ఘనంగా పస్కా పండుగ

కొండాపూర్ మండల పరిధిలోని చర్ల గోపురారం గ్రామంలో నేడు క్రైస్తవ భక్తులు పస్కా పండుగను ఆధ్యాత్మికంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని క్రైస్తవులు పెద్ద ఎత్తున హాజరై, ఏసు క్రీస్తును స్మరించుకుంటూ పాటలు పాడారు, బైబిల్ వాక్యాన్ని శ్రద్ధగా విన్నారు.

పండుగ కార్యక్రమాల్లో భాగంగా ప్రభువైన ఏసుక్రీస్తు బోధనలు, పునరుత్థానం ఐబీవ్యవసాయానికి అనుకూలంగా పరిమళించాలనే ఉద్దేశంతో వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానికులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మికంగా ఈ పండుగను జరుపుకోవడం విశేషంగా మారింది.

# కొండాపూర్ మండలంలో మట్టి మాఫియాకు గట్టి చెక్

## రెవెన్యూకి కొత్త ఊపు





కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని హరిదాస్ పూర్ గ్రామ శివారులో గత రాత్రి చోటుచేసుకున్న అక్రమ మట్టి తవ్వకాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రైవేట్ వెంచర్లు రెవెన్యూ అనుమతి లేకుండా ట్రిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న రెవెన్యూ . పోలీస్ అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకుని దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మూడు టిప్పర్లు, జెసిబి స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని అధికారులు తెలిపారు.

**ప్రభుత్వ ఆస్తుల రక్షణపై అప్రమత్తత** ఈ సందర్భంగా మాట్లాడిన తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ “ప్రభుత్వ భూములు, చెరువులు, ప్రజల ఆస్తులు. వీటిని కాపాడే బాధ్యత మా మీద ఉంది. ఎలాంటి అక్రమాలను సహించం,” అని కఠినంగా హెచ్చరించారు.

**నూతన తహసీల్దార్ ప్రభావం** కొత్త తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మండలంలో పౌరసమస్యలకు తక్షణ పరిష్కారాలు లభిస్తున్నాయి. ప్రజలతో నేరుగా సమావేశమవుతూ, సమస్యలు అడుగడుగునా గుర్తించి పరిష్కరిస్తున్నారు. ఇటువంటి నిబద్ధతతోనే మండలంలో భూభారత్ పైలెట్ ప్రాజెక్టు విజయవంతంగా అమలవుతోంది. ఇది భూ సంబంధిత సమాచారం పారదర్శకంగా చూపించడంతో పాటు, అక్రమాలు అడ్డుకునేలా రెవెన్యూకు మరింత పటిష్టతను ఇస్తోంది.

**తహసీల్దార్ నిష్కళంక పాలనకు ప్రజల నుంచి ప్రశంసలు** చెరువు పరిసర భూములపై జరుగుతున్న చర్యలు చూసి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “ఇలాంటి నిజాయితీ గల తహసీల్దార్ ఉండటం అదృష్టం,” అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గతంలో చెరువులను ఆక్రమించినవారి మీద చర్యలు తీసుకోవడమే కాకుండా, భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నారు.

**మట్టి మాఫియాకు గట్టి హెచ్చరిక** తాజా దాడుల తరువాత మట్టి మాఫియాలో కుదుపు మొదలైంది. భవిష్యత్తులో అక్రమ మట్టి తరలింపు, జరగకుండా కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొండాపూర్ మండలంలో ప్రస్తుతం జరుగుతున్న ఈ చర్యలు స్థానిక పాలనకు మారుపేరు కావచ్చు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతున్న తహసీల్దార్ చర్యలు రెవెన్యూకు కొత్త దిశనిచ్చాయి. భూ వ్యవస్థలో పారదర్శకత, సమస్యలపై తక్షణ స్పందన, అక్రమాలకు కఠినంగా ఎదురుదెబ్బ వంటి అంశాలు పౌర పాలనలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతున్నరు .

## దళిత సంఘాల ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి సన్మానం



సంగారెడ్డి మేజర్ న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా పనిచేయాలన్న ఆశ యంతో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తోపాజి అనంత కిషన్‌ను దళిత సంఘాలు ఘనంగా సన్మానించాయి. శనివారం సంగారెడ్డి అంబేద్కర్ భవన్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – “తోపాజి అనంత కిషన్ ప్రజల ఆశయాలకు న్యాయం చేసే విధంగా పొలిటికల్ కార్యకర్తగా సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాను,” అని తెలిపారు. అనంతరం దళిత సంఘాల నేతలు భారీ గజమాలు, శాలువాలు కప్పి, మెమెంటో అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పలువురు సామాజిక, రాజకీయ నాయకులు హాజరయ్యారు.

